క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



బడిబాట కరపత్రం ఆవిష్కరిస్తున్న డీఈవో రాము

రాయికల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని డీఈవో రాము అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన బడిబాట కరపత్రాన్ని డీఈవో బుధవారం ఆవిష్కరించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశ్, అనుపమ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జ్యోతి, మాచర్ల మహేశ్, జయంత్ కుమార్, అశోక్ పాల్గొన్నారు.

పాఠశాలలో వార్షిక వేడుకలు



కరపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ధర్మపురి: రామయ్యపల్లె ప్రభుత్వ పాఠశాలలో బుధవారం వార్షిక వేడుకలను ఘనంగా జరిపారు. ప్రధానోపాధ్యాయుడు దాసరి భీమయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

కంప్యూటర్ బహూకరణ

ధర్మపురి: దోనూర్ ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలకు బుధవారం కంప్యూటర్‌ను బహూకరించారు. సింగాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న గ్రామానికి చెందిన మందపెల్లి రమేశ్ దంపతులు కంప్యూటర్ అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు స్వప్నప్రియ, ఉపాధ్యాయులు కాశెట్టి రమేశ్, సాయిదివ్య, రజిత తదితరులున్నారు.

నేడు భూభారతి చట్టంపై అవగాహన

మల్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై గురువారం ముత్యంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తహసీల్దార్ మునీందర్ తెలిపారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ బి.సత్యప్రసాద్ హాజరు కానున్నారన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

జగిత్యాలరూరల్: అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మోరపల్లి గ్రామంలో అఫ్జల్ నివాస గృహం విద్యుదాఘాతంతో దగ్ధం కాగా.. ఎమ్మెల్యే వారికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.95వేల ప్రొసీడింగ్‌ను అందజేశారు. నాయకులు కట్ట రాజేందర్, సదానందం, వేణుగోపాల్, తిరుపతిరావు, చంద్రశేఖర్, అబ్దుల్లా, భాను, కొమురయ్య పాల్గొన్నారు.
జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, నాయకులు ఆనందరావు, పోచమల్లు, అర్జిత్‌రావు, నరేశ్‌గౌడ్, శరత్, అనిల్ పాల్గొన్నారు.

తండ్రిపై దాడి చేసిన కొడుకు రిమాండ్

ధర్మపురి: తండ్రిపై రోకలి బండతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన కొడుకును బుధవారం అరెస్టు చేసి రిమాండుకు పంపించినట్లు ఎస్సై ఉదయ్‌కుమార్ తెలిపారు. కోస్నూర్‌పల్లె గ్రామానికి చెందిన వేముల సురేందర్‌రెడ్డి, అతడి కొడుకు విక్రమ్‌రెడ్డికి మార్చి 20న ఇంట్లో గొడవ జరిగింది. తండ్రిని రోకలి బండతో కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

కథలాపూర్: పోసానిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఎన్ని ఇళ్ల పనులు ప్రారంభించారనే విషయాన్ని మండలాధికారులనడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. దుంపేట, పోసానిపేట గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఏమైనా సమస్యలున్నాయా అని రైతులనడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో జివాకర్‌రెడ్డి, తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్, ఆర్ఐ నాగేశ్, సీఈవో అరుణ్‌కుమార్, కార్యదర్శి సులోచన ఉన్నారు.



రాయికల్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



మల్లాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

ఉగ్రదాడి అమరులకు నివాళి

రాయికల్: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిలో మృతిచెందిన అమరులకు బుధవారం పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాలు, మైనార్టీ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు.
జగిత్యాలరూరల్: పహల్గాం ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రమేశ్ పాల్గొన్నారు.
మల్లాపూర్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు నివాళి అర్పించారు.
మల్యాల: రామన్నపేట గ్రామంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.
ధర్మపురి: హిందూవాహిని ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.



జగిత్యాల: నివాళి అర్పిస్తున్న స్కౌట్స్ విద్యార్థులు

జగిత్యాల: జ్యోతి హైస్కూల్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు నివాళి అర్పించారు. పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



రామన్నపేటలో..



ధర్మపురిలో..

వేసవి దుక్కులతో ప్రయోజనం

మల్లాపూర్: యాసంగి పంట కాలం పూర్తయితే మెట్ట భూములన్నీ ఖాళీగా ఉంటాయి. ఆ భూములను అలా వదిలేయడం కంటే దుక్కులు దున్నడం, భూసారం పెంపునకు పచ్చిరొట్ట పెంచడం వంటివి చేస్తే ఎన్నో ప్రయోజనాలున్నాయని మండల వ్యవసాయ అధికారి లావణ్య సూచిస్తున్నారు.

ప్రయోజనాలు ఇలా..

- వేసవిలో దుక్కులు దున్నితే భూమిలో తేమను నింపుకునే శక్తి పెరుగుతుంది.
- భూమిలోని గడ్డి పొరలు విడిపోయి భూమి గుల్లబారుతుంది.
- సూక్ష్మజీవులు, వానపాములు పెరిగి సేంద్రియ ఎరువులు పెరుగుతాయి.
- కలుపు మొక్కలు నశిస్తాయి.
- భూమి సారవంతమవుతుంది. ఎరువులు, పెస్టిసైడ్స్ తక్కువగా ఉపయోగించడం వల్ల లాభాలు పొందే అవకాశముంటుంది.
- పంటలను ఆశించే పురుగులు వేసవిలో నిద్రావస్థలో ఉంటాయి. దుక్కులు దున్నడం కారణంగా పురుగులు పైకి వచ్చి పక్షులకు ఆహారం కావడం లేదా ఎండకు చనిపోతాయి.
- శిలీంద్ర బీజాలు కూడా భూమి లోపల పొరల నుంచి బయటకు వస్తాయి.
- క్షారాలు, లవణాలు భూమి లోపలి పొరలకు చేరుకొని పైభాగం సరైన పీహెచ్‌లో ఉంటుంది.



- గత పంటకు సంబంధించిన మొక్కలు, వేళ్లు భూమిలో కుళ్లిపోయి ఎరువుగా మారుతాయి. ఎలుకల బెడద తగ్గిపోతుంది.
- వాలుకు అడ్డుగా దుక్కులు దున్నడంతో నేల కోతకు గురి కాకుండా ఉంటుంది.
- వేసవిలో దున్నకుండా వదిలేస్తే కలుపు మొక్కలు పెరిగి నేలలోని నీటిని, పోషకాలను లాగేస్తాయి. పంట సమయానికి భూమిని నిస్సారంగా మారుస్తాయి. దుక్కులు దున్నడంతో వీటి బెడద తగ్గుతుంది.
- ముందుగానే దుక్కులు దున్నితే వానాకాలం పంటలు వేసుకునేందుకు మార్గం సుగమమవుతుంది.
- వేసవిలో కురిసే అకాల వర్షాలను ఉపయోగించుకొని నేల తడిగా మారిన తర్వాత కనీసం 25 నుంచి 30 సెంటీమీటర్ల లోతుకు దున్నుకోవాలి. ఈ దుక్కుల కోసం ప్రత్యేకంగా రెక్క నాగలి, పల్లపు నాగలి ఉపయోగించాలి.
- యంత్రాలతో దున్నాలంటే డిస్క్ టిల్లర్, రోటవేటర్లు వినియోగించాలి.
- చెరువు మట్టి కలిపి దున్నుకోవడం, కంపోస్టుతో పాటు పచ్చిరొట్ట ఆకులు కలపడంతో అవి మురిగి ఎరువుగా మారుతాయి.

వేసవి దుక్కులతో మేలు



వేసవి దుక్కులతో భూసారం పెరిగి పంటలకు మేలు చేకూరుతుంది. దుక్కకుండా వదిలేస్తే కలుపు మొక్కలు పెరిగి నేలలోని నీటిని, పోషకాలను లాగేసుకొని పంట సమయానికి భూమిని నిస్సారంగా మారుస్తాయి. ముందుగానే దుక్కులు దున్నితే వానాకాలం పంట వేసుకునేందుకు అనువుగా ఉంటుంది.
– లావణ్య, మండల వ్యవసాయ అధికారి, మల్లాపూర్

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల: తక్కళ్లపల్లి పాక్స్ ఆధ్వర్యంలో తాటిపల్లి అనుబంధ గ్రామం కొంపల్లెలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దొంగ ఆనందరెడ్డి, పాక్స్ చైర్మన్ తొట్ల చంద్రశేఖర్, ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, ముత్యాల నర్సింహారెడ్డి, కంచర్ల లక్ష్మణాచారి, ముప్పారపు సాగర్, మ్యాక లక్ష్మణ్, మరాటి లక్ష్మీనారాయణ, గుర్రం వెంకన్న, బి.వి.రమణ, హరినాథ్ పాల్గొన్నారు.
కోరుట్ల రూరల్: రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి అన్నారు. చిన్నమెట్‌పల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, నాయకులు బొల్లెపెల్లి నర్సయ్య, గంగాధర్, రహీం, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రాయికల్: ధర్మాజీపేట, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లో భూపతిపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి ప్రారంభించారు. డైరెక్టర్లు అంజిత్, జలపతిరెడ్డి, కోల శ్రీనివాస్, నాయకులు పాదం రాజు, ఆంజనేయులు, మల్యాల మధు, లక్ష్మణ్, హరీశ్, రాజునాయక్, నందునాయక్, ఏఈవో నరేశ్, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.
మల్లాపూర్: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత అన్నారు. బుధవారం గుండంపల్లి, ఒబులాపూర్, వాల్గొండ, గొర్రెపల్లి, వేంపల్లి గ్రామాల్లో ఐకేపీ(సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఐకేపీ ఏపీఎం దేవరాజ్, సీసీలు లక్ష్మీరాజం, రమేశ్, రాజు, స్రవంతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, నాయకులు అంతడుపుల నర్సయ్య, మామిడి లక్ష్మారెడ్డి, క్యాతం వెంకట్‌రెడ్డి, చల్ల లింగన్న, మిట్టపెల్లి జలపతిరెడ్డి, పోతు శేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు



ప్రారంభిస్తున్న తోట శ్రీనివాస్

మల్లాపూర్: ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాఘవపేటలో డేగా బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. బైరి రవికుమార్‌యాదవ్, సోమ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మల్లాపూర్: ముత్యంపేటలో బుధవారం గట్ల కిషన్ అనే లబ్ధిదారుడికి మంజూరైన రూ.23,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. దామ రాజేశ్, వంగ అశోక్‌యాదవ్, సుద్దాల నాగయ్య, వీడీసీ చైర్మన్ సామల్ల జ్ఞానేశ్వర్, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, అల్లె వినోద్, ఏడ్ల రాజు, డబ్బా ఉసయ్య, తెడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఏజీపీలు



జగిత్యాలజోన్: జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా రత్న పద్మావతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ కోర్టుల్లో పని చేస్తున్న అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌లు ఓంప్రకాశ్(జగిత్యాల), హఫీజ్(మెట్‌పల్లి), ఇమ్మడి శ్రీనివాస్(ధర్మపురి) మర్యాదపూర్వకంగా జడ్జిని కలిశారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని అందించారు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక



అనిల్‌కుమార్

కథలాపూర్: భూషణరావుపేట గ్రామానికి చెందిన ఉశకోల అనిల్‌కుమార్ అనే యువకుడు మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైనట్లు గ్రామస్తులు బుధవారం తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల రోడ్ల భవనాల శాఖ ఏఈగా బుధవారం విధుల్లో చేరడం విశేషం. అనిల్‌కుమార్ పదోతరగతి వరకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో చదివారు. బాసరలో ట్రిపుల్ ఐటీ పూర్తి చేశారు. 6 నెలల క్రితం వార్డ్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష రాసి వాటికి ఎంపికయ్యారు. కానీ విధుల్లో చేరలేదు. ఇటీవల ఏఈ పోస్టుల పరీక్ష రాసి ఉద్యోగానికి ఎంపికయ్యారు. రోడ్ల భవనాల శాఖ బోయినపల్లి మండల ఏఈగా పోస్టింగ్ ఇస్తూ సోమవారం ఉత్తర్వులు అందుకున్నారు. బుధవారం విధుల్లో చేరారు.

గురుకుల పాఠశాలకు ఎంపిక



కథలాపూర్: కలిగోట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు గురుకుల పాఠశాల ఐదోతరగతి ప్రవేశ పరీక్షలో సత్తా చాటి సీట్లు సాధించారని ఉపాధ్యాయులు బుధవారం తెలిపారు. ఈగ కల్యాణ్, లింగంపెల్లి మహంత్, దయ్యాల నివేద, కల్లెం రక్షిత సాధించారన్నారు. హెచ్ఎం స్వరూప, ఉపాధ్యాయులు అభినందించారు.

సన్మానం



సారంగాపూర్: లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన మానస అనే విద్యార్థిని సారంగాపూర్ కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఇంటర్‌లో 955 మార్కులు సాధించి సీఈసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో కేజీబీవీల్లో టాప్ 3గా నిలిచింది. మానసను గ్రామస్తులు సన్మానించారు. అదే గ్రామానికి చెందిన దొనకొండ స్పందన సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీలో 909 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలవగా.. ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ వై.రమేశ్ బాబు, అధ్యాపకుడు రాజు తదితరులు అభినందించారు.

అత్యుత్తమ విద్యనందించడమే లక్ష్యం



విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

జగిత్యాల: విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందించడమే లక్ష్యమని అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. అల్ఫోర్స్ కళాశాలలో అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులను బుధవారం అభినందించారు. విద్యార్థులు నిరంతర కృషితో తెలంగాణ రాష్ట్రస్థాయిలో మెరుగైన మార్కులు సాధించారని, ఇది చారిత్రాత్మక విజయమన్నారు. విద్యార్థులను సత్కరించారు. అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మురుగు కాలువ శుభ్రం

సాక్షి స్పందన

రాయికల్: పట్టణ శివారులోని ఓపెన్ జిమ్ వద్ద మురుగు నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. బుధవారం సాక్షిలో 20వేల జనాభా.. ఒక్కటే జిమ్ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ స్పందించారు.



విద్యలో మరింత ముందుకెళ్లాలి

జగిత్యాల: ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు రానున్న కాలంలో మరింత ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ర్యాంకులు సాధించిన ఎస్ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించారు. కళాశాల చైర్మన్ రామకృష్ణ, నరేశ్ పాల్గొన్నారు.

అభినందన

మల్యాల: తాటిపల్లి బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించగా.. కలెక్టర్ బి.సత్యప్రసాద్ అభినందించారు. ప్రిన్సిపాల్ మానస, విద్యార్థులు కోల రిషిత, వోడ్నాల అక్షర, ఆకునూరి మీనాక్షి తదితరులున్నారు.



కోరుట్ల: సర్టిఫికెట్లతో విద్యార్థులు



మేడిపల్లి: సర్టిఫికెట్లతో విద్యార్థులు

పాఠశాలలో సర్టిఫికెట్ డే

కోరుట్ల: పట్టణంలోని పీఎంశ్రీ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సర్టిఫికెట్ డే నిర్వహించారు. పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించి వేసవిలో వడదెబ్బ తగులకుండా ఇంట్లోనే ఓఆర్ఎస్ తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డాక్టర్ బోగ శంకర్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు, మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.
జోగిన్‌పెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. హెచ్ఎం జీవన్‌రెడ్డి, అంజయ్య, తిరుపతిరెడ్డి, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
మేడిపల్లి: కొండాపూర్, మన్నెగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు అందించారు. ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్, మొగిలి లక్ష్మి, దూలురి కస్తూరి, ఉపాధ్యాయులు వెంకటేశ్, రోజారాణి, నరేంద్ర, సీఆర్పీ చంద్రశేఖర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
రాయికల్: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్, డైరెక్టర్ నిఖిల్ పాల్గొన్నారు.

శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

మేడిపల్లి: భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో మహిళలు పెద్దఎత్తున బోనాలను అమ్మవారికి సమర్పించారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి చంద్రశేఖర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌడ సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ చెట్లపెల్లి సత్యనారాయణగౌడ్, గౌడ సంఘం మెట్‌పల్లి మండల అధ్యక్షుడు జుంగుల మారుతిగౌడ్, కోరుట్ల మండల అధ్యక్షుడు బొల్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆధునిక పద్ధతులపై అవగాహనకే రైతు మహోత్సవం

మల్లాపూర్: రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవాన్ని ఏర్పాటు చేసిందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి నిజామాబాద్ రైతు మహోత్సవానికి తరలి వెళ్లారు. భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కాసారపు భూమారెడ్డి, మండల అధ్యక్షుడు కళ్లెం మహిపాల్, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, రైతు నాయకులు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, న్యావనంది లింబారెడ్డి, మిట్టపల్లి జీవన్‌రెడ్డి, పూండ్ర లక్ష్మారెడ్డి, మరిపెల్లి మల్లయ్య, ఇట్టెడి శ్రీధర్‌రెడ్డి, నల్ల ప్రభాకర్‌రెడ్డి, గడ్డం మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో రైతులతో కలిసి తరలివెళ్తున్న జలపతిరెడ్డి

విద్యుత్ సబ్ స్టేషన్ స్థల పరిశీలన

కథలాపూర్: పోసానిపేట గ్రామ శివారులో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థలాన్ని ట్రాన్స్‌కో కన్‌స్ట్రక్షన్ ఏడీఈ రాజబ్రహ్మాచారి, అధికారులు బుధవారం పరిశీలించారు. సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ తీగలు ఏ వైపు నుంచి ఏర్పాటు చేయాలనే విషయంపై అధికారులు చర్చించారు. ఏఈలు మునీందర్, భూమేశ్వర్, సబ్ ఇంజనీర్ భరత్ ఉన్నారు.



స్థలం పరిశీలిస్తున్న అధికారులు

బుగ్గారం అభివృద్ధిపై పట్టింపేది?

బుగ్గారం: మండల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు పట్టింపు కరువైందని, స్థానిక ఎమ్మెల్యే ఈ మండలంలోని అనేక సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేపీ మండల నాయకులు అన్నారు. బుధవారం మాట్లాడుతూ.. మండలానికి రోడ్డు, రవాణా సౌకర్యం సరిగా లేదని అన్నారు. మండలాధ్యక్షుడు మెడవేణి శ్రీధర్, నాయకులు బండారి సత్తన్న, గుంటి ఐలేన్ తదితరులు పాల్గొన్నారు.